అటవీ భూ హక్కులు కలిగిన రైతులకు రుణ సౌకర్యం కల్పించాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం, మన్యం రెండు జిల్లాలోనున్న అటవీ భూ హక్కులు కలిగిన రైతులకు డిసిసిబి నుండి పంట రుణాలను అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. బోర్డ్ సమావేశంలో పెట్టి తీర్మాణం చేసి వచ్చే ఖరీఫ్ కు తప్పకుండా రుణాలు అందించాలని డిసిసిబి అధికారులకు సూచించారు. కనీస మొత్తాలనైనా ఇవ్వాలని అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు నుండి జూన్ మొదటి వారం లో నీటిని విడుదల చేయాలని, అందుకు ప్రాజెక్ట్ ఇంజినీర్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. మిగిలిన జలాశయాల నుండి కూడా అవసరాల మేరకు విడుదల చేయడానికి సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ లోపలే గండ్లు ఉంటే పూడ్చుకొని సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 26 నుండి 29 వరకు యంత్ర సేవా క్రింద యంత్ర పరికరాలను పెద్ద సంఖ్యలో అందించడానికి అవసరమైన ఏర్పాట్లను, లబ్ధిదారుల ఎంపిక ను వేగవంతం చేయాలని అన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విత్తనాల పంపిణీ సక్రమంగా జరిగేలా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ జె.డి తారకరామారావు కు సూచించారు. అదే విధంగా పచ్చి రొట్ట ఎరువుల పంపిణీకు కూడా ఆర్.బి.కె లను సన్నద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ నాట్లు వేయడానికి లేబర్ సమస్య ఉందని, కొన్ని చోట్లసకాలంలో ఉడుపులు జరగడం లేదని, ఇందుకోసం యంత్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం కరదీపికను, ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు , జె.సి మయూర్ అశోక్, డీసీఎంఎస్ చైర్పర్సన్ డా.అవనాపు భావన, డిసిసిబి చైర్మన్, నాబార్డ్ డీడీఎం నాగార్జున, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ ని అరికట్టాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఏఐఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు పిలుపునిచ్చారు శనివారం స్థానిక అమర్‌భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాన్సన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో నూతన విద్యా విధానం పేరుతో దేశాన్ని కాషాయీకరణ హిందూ మతతత్వపు ఆలోచనలు చిన్నవయసులోనే విద్యార్థుల మెదళ్లోకి వేయడం కోసం ఈ జాతీయ విధానాన్ని తీసుకొచ్చారని జాతీయ విద్యా విధానాన్ని ఏఐఎస్ఎఫ్ గా వ్యతిరేకిస్తున్నామన్నారు. నూతన విద్యావిధానం మూడు, నాలుగు, ఐదు తరగతులు విలీనం ద్వారా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గ పేద ప్రజల ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంది. ఇప్పటికే దాదాపుగా 2650 పాఠశాల విలీనం అవ్వడం జరిగింది టీచర్ పోస్ట్ పోస్టులు ఖాళీ అయ్యాయి బాలికలు డ్రాప్స్ పెరిగింది.కావున ఈ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తానని చెప్పి కలిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం జరిగింది. కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులు తల్లితండ్రులకు ర్యాంకుల పేర్లతో అడ్వర్టైజ్మెంట్ల పేరుతో కాంపిటీషన్ పెడుతూ మోసం చేస్తువసూళ్లకు పాల్పడుతున్నారు. కావున తక్షణమే నిబంధనలు పాటించని కార్పొరేట్ చైతన్య, నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యాహక్కు చట్టాన్ని ఈ సంవత్సరమైనా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ అంశాలపైన ఈ తరగతిలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈనెల 29 నుంచి 31వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగభూషణం జిల్లా సహాయ సహాయ కార్యదర్శులు పి గౌరీ శంకర్ బి. వాసు పట్టణ అధ్యక్షులు ఎ. సుమన్,రమేష్ సతీష్, పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారానికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న నగదు పురస్కారానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రకటించిందన్నారు.మండలంలోని చిన గుడిపాల పంచాయతీ పరిధిలోని భోజంకి వానిపాలెం గ్రామానికి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థి భోజంకి రవీంద్ర పదిలో 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి రూ.30వేలు నియోజకవర్గస్థాయిలో ద్వితీయ బహుమతి రూ.10వేలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థి తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండల కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బోగి గౌరి అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్లు వందనం కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ సేవాలందించిన వాలంటీర్లుకు ఆయన చేతులు మీదుగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర,అవార్డులను అందజేసి దుశ్శాలువతో వాలంటీర్లును సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్ల వ్యవస్థ రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలుకు చేరవేస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని వాలంటీర్ల సేవలను కొనియాడారు.వాలంటీర్ల పనితీరును పరిగణనలోకి తీసుకుని అవార్డులు ప్రధానం చేస్తున్నామని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు,గ్రామ నాయకులతో కలిసి సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా పురస్కారాలు అందుకున్న వాలంటీర్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోగి గౌరి,జడ్పీటీసీ పెద్దింటి రామారావు,వైస్ ఎంపీపీ బొమ్మినాయుని రమేష్, మండల జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, ఎంపీపీ ప్రతినిది తెంటు మధు,మండల వైసీపీ నాయకులు,ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం.. ఫిర్యాదులపై నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకోవాలి

నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్:"జగనన్నకు చెబుదాం" ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ ఎం దీపికా అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో శనివారం జరిగిన మాసాంత్రం మేర సమీక్ష సమావేశంలో ఎస్పి ముందుగా వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసులు వాటి దర్యాప్తు, పెండింగులో ఉన్న కేసులను సమీక్షించి, దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, గంజాయి రవాణా వంటి ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం ఈ సందర్భంగా ఎస్పి వివిధ కేసుల చేధనలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీలు ఆర్.గోవిందరావు, శ్రీ శ్రీధర్, శ్రీ ఆర్.శ్రీనివాసరావు, డి.విశ్వనాథ్, వీరకుమార్, లీగల్ అడ్వయిజర్ వై.పరశురామ్, పలువురు సిఐలు, ఎస్ఐల ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావేదికను సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-డెంకాడ: మండల కార్యాలయంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 17వ విడత 2022 23 సంవత్సరానికి సామాజిక తనిఖీ ప్రజావేదికను అధికారులు నిర్వహించారు. పంచాయతీలకు సంబంధించిన పని దినాలను రికార్డులను పరిశీలించి ఇచ్చారు ఈ నివేదికలో జొన్నాడ తాళ్లవలస గ్రామానికి సంబంధించిన 11 వేల రికవరీ విధించిన విధించినట్లుగా తెలిపారు ఎంపీపీ వాసుదేవరావుఅధికారుల దృష్టికి ఉపాధిహామీ పథకం వ్యవసాయనికి అనుసంధానం పనులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసుదేవరావు ఎంపీడీవో డిడి స్వరూప రాణి రిసైడింగ్ అధికారి జనార్దన్ రావు అన్నపూర్ణ డీఈఓ రవీంద్ర ఎడివిఓ ఎల్ వి నాయుడు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రసాయన శాస్త్రంలో నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు పిలుపు నిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో 'ఆవిష్కార్ -23' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితం నిత్యం రసాయన పదార్థాలతో ముడిపడి వుందని అన్నారు. హైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ సదస్సులో డీన్ ప్రొఫెసర్ కెవిజి కృష్ణమూర్తి 'రామన్ స్పెక్ట్రో స్కోపీ-అడ్వాన్స్‌డ్ అప్లికేషన్స్' మీద ప్రసంగించారు. నానో పెస్టిసైడ్స్ మీద గీతం ప్రొఫెసర్ ఎస్ వి ఎస్ వేణుగోపాల్ ఇతర అంశాలపై డాక్టర్ కె ఎం వి నారాయణ రావు, డాక్టర్ ముళ్ళపూడి బాలరామకృష్ణ, డాక్టర్ కె సాంబిరెడ్డి, డాక్టర్ మంగళ గౌరి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ డీన్ ప్రొఫెసర్ ఎం. లక్ష్మీనరసింహ ఆచార్యులు, సహ కన్వీనర్ డాక్టర్ ఎ. సంతోష్ వ్యవహరించారు. మహారాజ పి. జి. కళాశాల, మిరాకిల్, సీతం ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శభాష్ శ్రీలక్ష్మీ.. నీ పనితీరు బాగుంది..

టీడీపీ నేత మాకిరెడ్డి శ్రీలక్ష్మికి చంద్రబాబు అభినందన

విశాలాంధ్ర-జామి: శ్రీలక్ష్మీ.. శభాష్ ..నీ పనితీరు బాగుంది. నీలాంటి వారే పార్టీకి ఎంతో కీలకం.. ఇదే ఒరవడితో మరింత బాగా పనిచేయి.. ఇంత చిన్న వయసులో క్లస్టర్ బాధ్యతలు మోస్తున్నావు. నీసేవలను గుర్తుంచుకుంటా.. నీపనితీరు స్వయంగా పరిశీలిస్తా.. ఇవన్నీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన జామి మండలంలోని రామయ్యపాలెం మాజీ సర్పంచ్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ మహిళా కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మిని ఉద్దేశించి అన్న వాఖ్యలు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఎస్‌కోట వచ్చిన చంద్రబాబును నియోజకవర్గ ఇన్ చార్జి కోళ్ళ లలితకుమారి నిరంతరం అనుసరించగా, ఆమెతో పాటు ఆమె ప్రధాన అనుచరురాలు మాకిరెడ్డి శ్రీలక్ష్మి నిరంతరం ఆమె వెంట సహాయంగా ఉన్నారు. రెండవ రోజు శిరికి రెస్ట్ హౌస్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పలువురు నేతల తీరుపై వాఖ్యానించారు. అదే సమయంలో మాకిరెడ్డిశ్రీలక్ష్మిని పనితీరుపై మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఆమె భర్త రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్‌లు పలు విషయాలు వివరించారు. చంద్రబాబు అలా పిలిచి అభినందించడంతో మాకిరెడ్డి శ్రీలక్ష్మితోపాటు ఆమె అనుచరులలో ఆనందం వెల్లివిరిసింది.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి : కలెక్టర్ నాగమణి

అమృత్ సరోవర్ ట్యాంకును ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-భోగాపురం: ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని నందిగాం ఆదర్శగ్రామంలో, జిల్లా నీటియాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమృత్ సరోవర్ పథకం క్రింద అభివృద్ధి చేసిన చెరువును, కలెక్టర్ నాగలక్ష్మి శనివారం ప్రారంభించారు. జిల్లాలోని ఇతర చెరువులను తలదన్నేలా అత్యంత సుందరంగా ఈ చెరువును తీర్చిదిద్దినందుకు, గ్రామ సర్పంచ్‌ను, ఉపాధి వేతనదారులను, సిబ్బందిని అభినందించారు. ఈ చెరువును ఉపాధిహామీ నిధులు రూ.4.75 లక్షలతో, ప్రజల సహకారంతో అభివృద్ధి చేశారు. చెరువులోకి నీటి రాకపోకలు, చెరువు ఆయుకట్టుపై ఆరా తీశారు. జిల్లాలో ఇలాంటి చెరువులను మరిన్ని అభివృద్ధి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాపరమేశ్వరి, గ్రామ సర్పంచ్ జి.మురళీమోహన్, ఎంపిడిఓ బంగారయ్య, తాశిల్దార్ ఎస్.శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి సురేష్, ఎపిఓ ఆదిబాబు, ఎపిఎం రమణ, హౌసింగ్ డిఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీలకు శ్రేయాదేవి ఎంపిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని స్పార్టన్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారిణి జె.శ్రేయాదేవి జూన్ 6 నుంచి 12వ తేదీ వరకు గ్వాలియర్ (మధ్యప్రదేశ్)లో జరగబోవు అండర్-19 జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక కాబడిందని, అకాడమీ కోచ్ ఎం.ప్రసాద్ శనివారం నిర్వహించిన అభినందన సభలో తెలియజేశారు. ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఈ ఎంపిక జరిగినట్లు చెప్పారు. ఇక అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుకూరి రఘురాజు, ఎస్.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ సింహాద్రినాయుడు, ఎస్.కోట సర్పంచ్ జి. సంతోషికుమారి తదితరులు క్రీడాకారిణి శ్రేయదేవిని అభినందించటంతో పాటు జాతీయస్థాయి పోటీలలో పతకాన్ని సాధించాలని ఆకాంక్షించారు. అకాడమీ సహాయక కోచ్ ఆర్.మోహన్ రాజ్, స్పార్టాన్ బ్యాడ్మింటన్ అకాడమీ యాజమాన్య ప్రతినిధులను క్రీడాకారిణి శ్రేయాదేవి తండ్రి విజయ రామరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమీ క్రీడాకారులందరూ కూడా భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి ఎస్.కోట పట్టణానికి, విజయనగరం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు

అప్రకటిత విద్యుత్ కోతలపై చర్యలు చేపట్టండి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఅధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటికి ఎన్నోసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని . ప్రభుత్వ రాబడి కోసం ప్రజలపై భారం మోపుతూ విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిన ఈ ప్రభుత్వం ప్రజలపై ఏమాత్రం కనికరం లేకుండా అర్ధరాత్రిలో కూడా కరెంటు తీసివేసి ప్రజలందరినీ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. విద్యుత్ కోతలతో రాత్రి వేళల్లో చిన్నపిల్లలతో వృద్ధులతో అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరంగా ఉందని. ముందు చూపులేని ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరినీ ఇబ్బంది పెట్టడమే కాకుండా అవాస్తవమైనటువంటి ఒక వార్తను సాక్షి పేపర్లో ప్రచురితం చేసి కరెంటు కోతలు లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని ప్రచురించడం ఎంత దారుణమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పాలన ప్రజలు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని రాబోయే రోజుల్లో దీనికి సమాధానం తెలియపరిచే రోజు తప్పకుండా వస్తుందని అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం తక్షణమే ఈ అప్రకటితో విద్యుత్ కోతలను నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టి ఈ మండు వేసవిలో ప్రజలందరినీ ఈ ఉక్కపోతల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

పార్వతీపురం మన్యం

కాశీపట్నంలో వాలంటరీలకు పురస్కారాలు





విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో వెంకట బైరపురం చప్పబుచ్చంపేట కాశీపట్నం.లో గ్రామపంచాయతీలో సచివాలయ గ్రామ వాలంటరీలు వందనం కార్యక్రమం ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న నవరత్నాలు పథకాలు ఎన్నో మరియు అనేక సంక్షేమ కార్యక్రమాలను ఇటువంటి అవినీతి ఆస్కారం లేకుండా నిస్వార్ధంగా నేరుగా గడపగడపకు అందిస్తున్న గ్రామ వాలంటీర్లకు వారి సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వారికి ప్రతిభ పురస్కారాలను అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు వారిదిగా ఉంటూ ఇంకా పేరు ప్రాముఖ్యతను సంపాదించుకోవాలని వచ్చే ఎలక్షన్లలో జగనన్న మన సీఎం అని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు వైఎస్ఆర్పిపి అధ్యక్షులు మామిడి రంగునాయుడు ఎంపీడీవో దేవకుమార్ సర్పంచులు ఎంపిటీసీలు వైఎస్ఆర్పిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమం పాల్గొన్నారు.

భార్యాభర్తల మధ్య గొడవ... భర్త ఆత్మహత్యా యత్నం



విశాలాంధ్ర-బెలగాం : భార్యాభర్తల మధ్య గొడవతో భర్త ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం గుణానపురం గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాసరావు కారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం అత్త వారింటికి మార్కొండపుట్టి గ్రామం వెళ్ళాడు. అక్కడ తన భార్య హిమలతో చింతపండు కొనుగోలు విషయమై గొడవ పడ్డాడు. ఇరువురు ఒకరికి తెలియకుండా మరొకరు చింతపండు కొన్నారు. దీనివల్ల ఎక్కువ అయిపోతాది కదా అని గొడవ పడ్డారు. దాంతో గొడవ ఎక్కువై భార్య అన్న మాటలకు మనస్తాపం చెంది బాత్రూంలో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబీకులు స్థానికుల సహాయంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేశారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం



విశాలాంధ్ర-బెలగాం: యువకుడు చీమల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసుల వివరాలివి... పార్వతీపురం మండలం తేలునాయుడు వలస గ్రామానికి చెందిన రాయిపల్లి దినేష్ ఇంటర్ చదివాడు. తాళ్లబురిడి గ్రామానికి చెందిన ఓ అమ్మాయి ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఆమె పలుమార్లు దినేష్ ఇంటికి వస్తూ ఉండేది. తల్లి దండ్రులు చెప్పినా వినిపించుకునేది కాదు. చాలాసార్లు పోలీసుస్టేషన్ ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. ఆ అమ్మాయి మైనరు. ఇలా కాదని అమ్మాయి తల్లిదండ్రులు సీతానగరం పోలీసు స్టేషన్లో అతడిపై ఫిర్యాదు చేయగా కేసు కట్టారు. దీంతో మనస్తాపం చెందిన దినేష్ శనివారం మధ్యాహ్నం చీమలమందు నీళ్లలో కలుపుకొని తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు సీతానగరం పి.హెచ్.సి కి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించగా మెరుగైన వైద్యానికి పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 24 నుండి జూన్ 1వరకు జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అధికారులకు ఆదేశించారు. శనివారంనాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఇంటర్ బోర్డు అధికారుల సమావేశంలో పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులతో వైద్యశిబిరాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరును అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ చేసి, బ్లీచింగ్ వేయాలని, ప్రతీపరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్సకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో వుండేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుండి 5.30 వరకు జరుగుతాయన్నారు. ఈసమయంలలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద ఇద్దరు మహిళాపోలీసులు, ఇద్దరు కానిస్టేబుల్స్ ను నియమించాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్లు, సూపర్వైజర్లు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు తీసుకురాకూడదని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్.టి.సి బస్సులు నడపాలని ఆయన ఆదేశించారు. ఆర్.టి.సి బస్సులలో ప్రయాణానికి ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో డివిఈఓ అధికారి డి. మంజులా వీణ, బోర్డు ఆఫ్ ఇంటర్ ఆర్ ఐ ఓ మజ్జి ఆదినారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరుజగన్నాథం, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు డి. రవి, విద్యాశాఖ సహాయ సంచాలకులు పి. వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎన్. సుధాకర్, మున్సిపల్ సహాయ ఇంజినీర్ ఆనంద్, సి.ఐ ఎ.వి .ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ లో 70 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-కురుపాం: మండలంలో వబ్బంగి పంచాయతీలో గల కోసింగూడ, బుడ్డడగూడా, జలుబు గూడా గిరిజన గ్రామాల నుంచి టిడిపి ఇన్చార్జి టి. జగదీశ్వరి ఆధ్వర్యంలో 70 గిరిజన కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి ప్రజలు విసిగి చెందిన టిడిపిలో చేరుతున్నారని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీదే భవిష్యత్తు అని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి. కొండయ్య, టిడిపి నాయకులు చిలకలపల్లి వెంకటరావు, ఎన్. కృష్ణబాబు, శంకర్ ,ప్రదీప్ , నరేష్, రాజేష్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన భూసార పరీక్షలు

- మే నెల సగం దాటిన కానరాని మట్టి నమూనా సేకరణ
- మండల వ్యవసాయ శాఖ తీర్పుపై నిరసన వ్యక్తం చేసిన అభ్యుదయ రైతు ఖండాపు



భూసార పరీక్షా కేంద్రం

విశాలాంధ్ర-పాలకొండ: పంటల దిగుబడిలో అధిక దిగుబడి సాధించేందుకు భూసార పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని మట్టిలో పోషకాల శాతం తెలుసుకునేందుకు ఈ ఫలితాలే ఆధారమని నేల స్వభావాన్ని బట్టి ఎరువులు ఏ మేరకు వినియోగించాలో తెలియజేయాలంటే కచ్చితంగా భూసార పరీక్షలు చేయాల్సిందేనని అభ్యుదయత ఖండాపు ప్రసాదరావు తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎంతటి కీలకమైన భూసార పరీక్షలు గత మూడేళ్లుగా అటకెక్కాయ్ అన్నారు. క్షేత్రస్థాయిలో ఏఈఓ లకు ఇచ్చిన భూసార పరీక్ష కిట్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. దీంతో రైతులు సుమారు పదివేల మంది పాలకొండ నియోజకవర్గంలో అయోమయ పరిస్థితిల్లో ఉన్నారు. దీంతో రైతులు నేల సారవంతం పై అవగాహన లేక ఎరువులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. పెట్టుబడి వ్యయం పెరిగి పోషకాలకు తగినంత రీతిలో అందక భూమి నిస్సారమైపోతుంది. భూసార పరీక్షలు చేసేందుకు ఏప్రిల్, మే నెలలో అనుకూలం. అయితే అది దాటుతున్న నేటికీ చర్యలు చేపట్టడం లేదు. 2020 వరకు వ్యవసాయ విస్తారనాదికారులు తమ పరిధిలో మట్టి నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపేవారు వచ్చిన ఫలితాలలో ప్రాధాన్యాన్ని బట్టి రైతులకు ఏ పంటలు వేసుకోవాలో ఎంత మోతాదులో ఎరువులు వాడాలో సూచించేవారు. గత మూడేళ్లుగా భూసార పరీక్షలు నిలిచిపోవడంతో వాటికి సంబంధించిన కిట్లు మూలపడ్డాయి. లక్షల ఖర్చు పెట్టి శిక్షణ ఇవ్వడం ఎందుకు ఇది ప్రజాధనం వృధా కాదా..అని ప్రశ్నించారు.

వేసవి శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక శిక్షణ తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు గుర్చి అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై చర్చించారు.సక్రమంగా తరగతులు నిర్వహించి సప్లిమెంటరీ పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించేల కృషి చేయాలని కోరారు. ఆయనతో పాటు మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, హెచ్ ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంగపండు కుటుంబాన్ని పరామర్శించిన చిరంజీవులు



విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని పెదబొండపల్లి గ్రామంకు చెందిన వంగపండు తాతబాబు శుక్రవారం పిడుగుపాటుకు గురై అకాల మరణం చెందగా,పార్వతీపురం ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న వారికుటుంబ సభ్యుల్ని శనివారం ఉదయం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, మండల టీడీపీ నాయకులు పరామర్శించారు. తాతబాబు భౌతిక కాయానికి నివాళులర్పించారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన తాటబాబు కుటుంబాన్ని ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు.

జనసేన పార్టీ అధ్యక్షులు పవన కళ్యాణ్ ను కలిసిన వంశీ

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నియోజక వర్గ జనసేన నాయకులు నేరేడుబిల్లీ వంశీ హైదరా బాదులో జనసేన అధినేత నివాసం వద్ద శని వారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ యొక్క స్థితిగతులు మరియు క్యాడర్ గూర్చి ఆయన అడిగి తెలుసుకునీ పార్టీ బలోపేతానికి జనసైనికులు అందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీని పటిష్టపరచాలని సూచించారు.

గిరిజన సంఘం మహాసభలు జయప్రదం చేయండి

గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో పిలుపు



విశాలాంధ్ర-కురుపాం: జూన్ 16 17 తేదీల్లో గిరిజన సంఘం మన్యం జిల్లా మహాసభలు కురుపాంలో జరుగుతున్న సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశానికి హాజరైన గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన హక్కులను చట్టాలను కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ఎత్తివేస్తున్నారని జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దుచేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని 1/70 చట్టాన్ని ఎత్తివేసి గిరిజనుల భూములు అడవుల్ని కార్పొరేట్ పెట్టుబడుదలకు అప్పజెప్పడానికి చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మైనింగ్ పేరుతో కొండలన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పి గిరిజనులని కొండల మీద లేకుండా చేయడానికి చూస్తున్నారని అన్నారు. కావున గిరిజనులంతా ఏకమై గిరిజనులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించి జూన్ 16 17 తేదీల్లో కురుపాంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మండంగి రమణ జిల్లా కార్యదర్శులు మండల శ్రీనివాసరావు మరణం లక్ష్మణరావు గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుల కూర్ని సీతారాం, తిరుపతిరావు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం : వైస్ ఎంపిపి సురేష్

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్ల సేవలు అభినంద నీయమని వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ అన్నారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో ఎంపిడిఓ గొల్లపల్లి. పార్వతి ఆధ్వర్యంలో జీగిరాం, కూర్మరాజుపేట, శివరాంపురం గ్రామ వాలంటీర్ లలో సేవావజ్ర, సేవారత్న,సేవా మిత్ర అవార్డులకు ఎంపిక అయిన వాలంటీర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ మాట్లాడుతూ నవరత్నాలతో పాటు వివిధ ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లడానికి వాలంటీర్ లు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. సాలూరు మండలంలో ఉన్న 19 సచివాలయాలలో కొత్తవలస సచివాలయ వాలంటీర్ల పనితీరు మెరుగ్గాఉందన్నారు. కొత్తవలస సచివాలయం వాలంటీర్ గెమ్మెల.గణేష్,తోణాం సచివాలయ వాలంటీర్ ముప్పల.ప్రతాప్ లకు సేవా వజ్ర అవార్డుకు ఎంపికయ్యారు. మండలంలో సేవారత్న అవార్డు 5 గురికి, సేవా మిత్ర అవార్డుకు 189 మంది ఎంపిక అయ్యారని తెలిపారు.వీరందరికీ దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వారితో పాటు శివరాంపురం సర్పంచ్ జరజాపు మోహన్,వైకాపా నాయకులు సువ్వాడ భరత్ శ్రీనివాస్, కిలపర్తి మన్మధరావు, ఎద్దు. వేణు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పాఠశాల ప్రారంభం నాటికి పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: రెండో దశలో వివిధ పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను పాఠశాలలో తరగతులు ప్రారంభంనాటికి పూర్తిచేయాలని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ ఎం లు, మండల పరిషత్ పాఠశాలల హెచ్ ఎం లు,సచివాలయంల ఇంజనీరింగ్ సిబ్బంది తో మండల విద్యాశాఖాధికారి సూరి దేముడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఇంతవరకు జరిగిన పనులపై చర్చించి, జిల్లాకలెక్టరు, ఇతర ఉన్నతఅధికారుల అదేశాలు మేరకు సత్వరమే పూర్తి చేయాలని ఎంపిడిఓ తెలిపారు. జూన్ 12నాటికి పనులు పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాడు నేడు జేఈ ప్రసాదరావు, వెలుగు ఏపిఎం శ్రీరాములు, ఉన్నతపాఠశాలల హెచ్ ఎం లు ఇల్లా ప్రసన్నలక్ష్మి, మరడాన శివున్నాయుడు, మూడడ్ల శంకరరావు, యర్రా సుధాకర్ తదితర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఉత్సాహంగా ప్రారంభమైన అండర్ 19 రాష్ట్ర కబడ్డీ పోటీలు

-కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు కృషి -జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జరిగే 66వ రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలు ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి.స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జరిగే పోటీలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం అంటే క్రీడలకు ప్రసిద్ది అన్నారు.ఆటువంటి మా జిల్లా కేంద్రంలో రాష్ట్ర పోటీలు జరగడం ఆనందంగా ఉందన్నారు. కబడ్డి అంటే విజయనగరం అని గుర్తుకు వచ్చే విధంగా క్రీడాకారులు క్రీడా స్పూర్తితో ఆడలన్నారు. అన్ని జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు బాగా ఆడి రాష్ట్రం నుంచి జాతీయ పోటీల్లో రాణించి దేశంలో మన రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పాలన్నారు. కబ్బడ్డి కి ప్రభుత్వమే బాధ్యత తీసుకునే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి ఈ క్రీడకు అకాడమీ వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు,శారీరక దారుఢ్యం మెరుగైన జీవితం స్వంతం చేసు కోవడం కోసం ఉపయోగపడు తుందని అన్నారు. రాష్ట్ర పోటీలలో సత్తా చాటి జాతీయ స్థాయిలో మన ప్రతిష్టను చాటి చెప్పాలన్నారు.అనంతరం డీ ఓ ఈ ఓ సురేష్ బాబు మాట్లాడుతూ అండర్ 19 కబ్బడ్డీ పోటీలు మన జిల్లాకు కేటాయించిన విషయం తెలియచేసిన వెంటనే డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి,జిల్లా కబ్బడ్డీ అసోసియేషన్ నాయకులు వారి బుజస్కందలపై వేసుకొని పోటీలను విజయవంతం చేసుకునేందుకు కృషి చేస్తున్నారని వారికి మా కృతజ్ఞతలు అన్నారు.విద్యార్దులు క్రీడలను ఉపయోగిం చుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు,స్థిరమైన జీవితం ఏర్పాటుకు దోహదం పడతయన్నారు. బాగా ఆడి మంచి భవిష్యత్ ఏర్పాటుకు క్రీడలను ఉపయోగిం చుకోవాలని అన్నారు. అనంతరం డెప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ మా ప్రాంతంలో రాష్ట్ర పోటీలు జరగడం ఆనందంగా ఉందన్నారు.క్రీడాకారులు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించే సమయం కాబట్టి బాగా ఆడి విజయం తో వెళ్లాలన్నారు. ఎవరికి ఏ ఇబ్బందులూ రాకుండా అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అనంతరం సెట్విజ్ సీ ఈ ఓ రాంగోపాల్, రాష్ట్ర పరిశీలకులు జయ్యరాజ్,సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు జిల్లా కో ఆర్డినేటర్ చంద్రకళ, మన్యం జిల్లా చీప్ కోచ్ వెంకటేశ్వరరావు, అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి కృష్ణ,జిల్లా కబ్బడ్డి అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సూరిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కె తవిటిరాజు,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎల్ వి రమణ,13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం తొలి విజయనగరం ,విశాఖపట్నం బాలికలు జట్లు మధ్య జరిగిన పోటీలను ప్రారంబించి ,ఇరు జట్లు క్రీడాకారులను మేయర్ విజయలక్ష్మి, డెప్యూటీ మేయర్ శ్రావణి పరిచయం చేసుకున్నారు.అనంతరం పోటీలను వీక్షించారు. కార్యక్రమంలో కాబ్బడ్డీ గురువు బొమ్మాన రామారావు, ఖో ఖో గురువు చిన్నం నాయుడు మాస్టర్ అసోసియేషన్ సభ్యులు,వ్యాయామ ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కొంటే క్రిమినల్ కేసులు

జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: రేషన్ బియ్యం కొనుగోలు చేసి ప్రక్కదారి పట్టించే వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. అలాగే రేషన్ బియ్యం కొనుగోలు చేసినా, విక్రయించినా వారి రేషన్ కార్డును రద్దుచేయాలని సూచించారు. పౌర సరఫరాలశాఖ, కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. ఫిర్యాదుదారులు శతశాతం సంతృప్తి చెందేవిధంగా వారి ఫిర్యాదు పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. వచ్చిన ప్రతీఫిర్యాదుపై స్పందించాలని, ఫిర్యాదు దారునితో మాట్లాడాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఈ పాస్ యంత్రాలు, ఎండియు వాహనాల ద్వారా సరుకుల సరఫరా, 6 ఏ కేసులు, ఎంఎల్ఎస్ పాయింట్లుకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎంఎల్ఎస్ పాయింట్లవద్ద సరుకులు పాడవకుండా భద్రపరచాల్సిన బాధ్యత అక్కడి ఇన్‌ఛార్జిల దేనని జేసీ స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు కూడా ఎండియు వాహనాల ద్వారానే బియ్యం సరఫరా చేయాలని, దీనికోసం వాహనదారులకు అదనంగా ఎటువంటి నగదు చెల్లించవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొన్నిచోట్ల రేషన్ బియ్యం ప్రక్కదారి పడుతున్నట్లు, రీసైక్లింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పెద్దమొత్తంలో రేషన్ బియ్యం దొరికితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వాహనాలను కూడా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించాలని జెసి సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డిఎం మీనాకుమారి, సిఎస్‌డిటిలు పాల్గొన్నారు.

జేసీగా గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ గా ఆర్. గోవిందరావును (2018ఐఏఎస్) నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇంతవరకు ఏపి టూరిజం డెవలప్మెంట్ ఎక్జిక్యూటివ్ డైరక్టర్‌గా(ఆపరేషన్) పనిచేశారు. పార్వతీపురం మన్యంజిల్లా ఏర్పడిన తరువాత మొదటి జేసీగా డాక్టర్ ఓ.ఆనంద్ జాయిన్ అయిన తరువాత ఏడాదికాలం దిగ్విజయంగా పనిచేసి అందరిచేత బేష్ అనిపించుకున్నారు. ఆయనకు బదిలీకావడంతో అతనిస్థానంలో ఏ.సిరి(2015ఐఏఎస్) ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆమె జాయిన్ కాకపోవడంతో ఆనంద్ రిలీవ్ అయ్యాక ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్ కు ఇంచార్జి బాధ్యతలను జిల్లా కలెక్టరు అప్పగించారు. కొత్తగా జాయింట్ కలెక్టర్ గా నియమించబడిన గోవిందరావు పార్వతీపురం ఆర్డీఓగా 2015నుండి 2017వరకు పనిచేశారు. విజయనగరం జిల్లాలో కూడా ఆయన పనిచేశారు. ఒకటి రెండు రోజుల్లో ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టనున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు.

చంద్రబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

వైసీపీ నిరసన ర్యాలీ

విశలాంధ్ర-చీపురుపల్లి : ప్రభుత్వం పేదలకు, బడుగు, బలహీనలకు ఉచితంగా ఇస్తున్న ఇల్లు, స్థలాలపై తప్పుడు వ్యాఖలు చేసిన చంద్రబాబు నాయుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అలాగే చంద్రబాబుని అరస్ట్ చేయాలని వైసీపీ నాయకులు, ఇళ్ల లబ్ధిదారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చీపురుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి 3 రోడ్ల జంక్షన్లో మానవహారం నిర్వహించి మెయిన్ రోడ్డు గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే పోలీస్‌స్టేషన్ లో చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చెయ్యాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇటీవల రాష్ట్ర పర్యాటనకు వచ్చిన సందర్బంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా ఇస్తున్న ఇంటి స్థలముల పై అప్రజాస్వామిక, అహంకార పూరిత వాక్యాలు పేదల ఇల్లు నిర్మాణం సాగుతుందో వాటిని సమాధులతో పోల్చుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అయన దురహంకారానికి ప్రతీక అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మహా యజ్ఞంలా ఇక్కడ పేదల ఇళ్ల నిర్మాణం సాగుతుంటే వాటిని సమాధులతో పోల్చుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం, ఓట్లు వేయడానికి మాత్రమే పేదలు పరిమితం కావాలా? పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబుకు ఎందుకఅంత కడుపుమంట? తక్షణం పేదలకు బడుగు బలహీన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉదార స్వభావంతో బడుగు బలహీన వర్గాలకు పేదలకు మంచి చేయాలని ఆలోచనతో ఉచితంగా ఇండ్ల స్థలాలకు అందిస్తున్నారు. అది ఓర్వవలేక, సహించలేక ఈ రాష్ట్రములో ఉనికి కోల్పోతామని చంద్రబాబు నిరుపేదలకు ఇచ్చిన ఇంటిలో స్థలాలో శవాలు పాతుకోవడానికి సరిపోతుందని వ్యంగ్యంగా ప్రజా సమక్షంలో వాఖ్యానించారు. ఈ వాక్యాలను ఖండిస్తూ బడుగు బలహీన వర్గాలకు పేదప్రజలకు క్షమాపణ చెప్పాలి, చంద్రబాబు నాయుడు ని అరస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఎంపీపీ ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల వైసీపీ అధ్యక్షులు జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద్, వైస్ ఎంపీపీ కరిమజ్జి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, మండల విప్ అధికార్ల శ్రీనుబాబు, కర్లా%శీ% సొసైటీ అధ్యక్షులు చందక శ్రీనివాసరావు, రామలింగపురం సొసైటీ అధ్యక్షులు పనస అప్పారావు, సర్పంచ్లు రఘుమండ త్రినాథ్, మీసాల రమణ, బాణన శ్రీనివాసరావు, %రావీజ% వైస్ చైర్మన్ సతివాడ అప్పారావు, ఎంపీటీసీలు కోరుకొండ దాలయ్య, గెరిడీ రామదాసు, కోసిరెడ్డి రమణ, కొమ్ము చీరంజీవి, ముళ్ళు పైడిరాజు, అప్పికొండ అదిబాబు, కర్లపు ఆది, ఇప్పిలి కృష్ణ, మజ్జి శంకర్, గంట్యాడ విష్ణు, శేఖర్ పాత్రుడు, గవిడి కల్కి, అంబటి లోకేష్, మీసాల సాయి, మల్లెంపుడి శ్రీను, పాండ్రంకి రాము, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, చీపురుపల్లి మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, కో కన్వీనర్ పేకాపు ప్రసాద్ మరియు ఇతర నాయకులు సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,సర్పంచులు, లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కీ॥శే సారిపల్లి దాలి మృత్యుంజయరావు సంస్మరణ సభ

విశాలాంధ్ర-బెలగాం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు అధ్యక్షతన నిర్వహించిన కీ.శే సారిపల్లి దాలి మృత్యుంజయరావు సంస్మరణ సభలో పలువురు వక్తలు మృత్యుంజయరావు జీవిత విశేషాలను సభలో స్మరించుకున్నారు. పార్వతీపురం పట్టణ వాసి అయిన దాలి మృత్యుంజయరావు అతి సామాన్య వ్యక్తిగా తన జీవితాన్ని ప్రారంభించి ఒక గొప్ప పారిశ్రామికవేత్తగా ఎదిగారని, హైదరాబాద్ నగరంలో మోటారు స్పేర్ పార్ట్స్ తయారీ ఫ్యాక్టరీలు మూడు స్థాపించి నిర్వహించారని, మూడు వేల కోట్ల వార్షిక టర్నోవర్ కలిగిన ఈ ఫ్యాక్టరీలలో 1000 మంది సిబ్బందికి ఉద్యోగాలు కల్పించడం వారి అభివృద్ధికి చిహ్నాలుగా చెప్పవచ్చున్నారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో దాలి మృత్యుంజయరావు 1954వ సంవత్సరంలో ఈ కళాశాల బిల్డింగ్ లో హై స్కూల్ నిర్వహిస్తున్న ఇక్కడ తన పాఠశాల విద్యను పూర్తి చేశారని, తాను చదువుకున్న విద్యా సంస్థ శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న మృత్యుంజయ రావు పెంకులతో నిర్మించిన ఈ బిల్డింగ్ ను సుమారు 80 లక్షల రూపాయల డబ్బు వెచ్చించి బాగు చేయించారన్నారు. ఈ బిల్డింగ్ సుమారు 150 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారిచే నిర్మించబడిందని, అదేవిధంగా ఒక ఆడిటోరియంను కూడా కళాశాల కోసం నిర్మించడం జరిగిందని, గత 15 సంవత్సరాలుగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవస రమైన వస్తువులను సమకూ రుస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు పారితోషకాలు కూడా ఇచ్చేవారని తెలిపారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేసిన సేవలను స్మరించుకొని ఆయనకు విద్యార్థులు సిబ్బంది ఇంటర్మీడియట్ విద్యకు చెందిన డిఐఈఓ మంజుల వీణ, ఆర్ఐఓ మజ్జి ఆదినారాయణ ఇంటర్మీయట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ సభ్యులు మజ్జి సత్యనారాయణ, ఎల్విఎన్ జగన్నాథ రావు, వై. నాగేశ్వరరావు లు ఘనంగా నివాళులు అర్పించారు.

బలిజిపేట మండలంలో కలెక్టరు సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-బలిజిపేట/పార్వతీపురం: ప్రాథమిక విద్యను బలోపేతంచేసి చిన్నారుల బంగారు భవితకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శనివారం బలిజిపేట మండలంలో బలిజిపేట,నారాయణపురం, బర్లి గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. బలిజిపేటలోని గృహనిర్మాణ లేఅవుట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు క్రింద చేపడుతున్న భవనాల ఆధునీకరణపనులను, నారాయణపురం మండల పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రం నూతనభవనాన్ని, బర్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు-నేడు రెండో దశ పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ కేంద్రం భవాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలో చిన్నారులకు చక్కని విద్యతోపాటు పౌష్ఠికాహారం సక్రమంగా అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. బర్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీలో గర్భిణీలకు అందిస్తున్న పాలు వివరాలను స్టాక్ రూంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్స్, అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న లబ్ధిదారుల వివరాల నమోదును సరిచూసారు. కేంద్రంలోని అందుతున్న సేవలను, చిన్నారుల పరిజ్ఞానాన్ని పరీక్షించారు. కేంద్రంలో ఇద్దరు చిన్నారులు అడిగిన ప్రశ్నలకు చక్కగా జవాబులు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేసి ఆచిన్నారులను అభినందించారు. సమీపంలోనే నాడు-నేడు రెండో దశ పనులు క్రింద చేపడున్న నూతన అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణాన్ని పరిశీలించారు. బలిజిపేట మండలకేంద్రం లోని గృహ నిర్మాణాల లేఔట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా వివిధ దశలోని నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. పునాది దశలో 26 ఇల్లు నిర్మాణంలో ఉండగా, పైకప్పు స్థాయికిఐదు, నాలుగు గృహ నిర్మాణాలు పూర్తయినవి ఉన్నాయని సచివాల య ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయికిరణ్ వివరించారు. గృహ నిర్మాణం ఆలస్యంకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న అదనపు తరగతుల భవన ఆధునీకరణ పనులు, ఫ్లోరింగ్ పనులు నిశితంగా పరిశీలించారు. కార్యక్రమం లో తహశీల్దార్ కె.రత్నకుమారి, ఎంపిడిఓ ఏ.భానుమూర్తి, గృహనిర్మాణ శాఖ డిఈఅర్. ఐ.వి.ప్రసాద్ బాబు, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అధికారులు కేతిరెడ్డి విజయగౌరీ, సి హెచ్ సుగుణ,మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దురహంకార పూరిత వ్యాఖ్యలపై నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దురహంకార పూరిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గృహ లబ్ధిదారులచే భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే సారధ్యంలో వందలాది మంది గృహ లబ్ధిదారులు మానవహారంగా ఏర్పడి చంద్రబాబు దిష్టిబొమ్మలు దహనం చేసి కబద్దార్ చంద్రబాబు అని లబ్ధిదారులు, వైకాపా ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. సిఎం వైఎస్ జగన్ ప్రజల వద్ద నుంచి పెద్ద యెత్తున మన్ననలు పొందుతున్న తీరును చూసి ఓర్వలేక పోతున్న ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు లేనిపోని కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల దురహంకారంతో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పార్వతీపురం నియోజకవర్గం, నర్సిపురం గ్రామంలో గల జగనన్న లేఅవుట్ నుంచి గ్రామంలో గల వైయస్ఆర్ విగ్రహం వరకు వందలాది మంది గృహ లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో భారీ నిరసనర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో ప్రజా ప్రతినిదులు, నాయకులు, గృహాలబ్ధిధాలు అందరూ కలిసి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మున్సివల్ చైర్ పర్సన్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వందల మంది గృహ లబ్ధిదారులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దగడ్డ జలాశయంలో ఇద్దరు గల్లంతు ఒకరి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పాచిపెంట: పెద్ద గడ్డ జలాశయంలో చేపలు వేటకు వెళ్లి ఇద్దరు జాలర్లు గల్లంతయ్యారు వారిలో ఒకరు మృతదేహం శనివారం మధ్యాహ్నం బయటపడింది మడవలసి గ్రామానికి చెందిన జగ్గయ్య ఎరా ఎడ్లవలస గ్రామానికి చెందిన సీతారాం చేపలు వేటకని శుక్రవారం సాయంత్రం థర్మకోల్ షీట్ బోటులో చేపలు పట్టుకునేందుకు వెళ్లగా అకస్మాత్తుగా ఈదురుగాలి వేయడంతో థర్మకోల్ షీట్ పడవ బోల్తా పడింది దీంతో ఇద్దరు గల్లంతయ్యారు శనివారం ఉదయం జాలర్లు వెతకగా మృతదేహం లభ్యం కాగా సీతారామృదృయం గల్లంతయి నట్లు పోలీసులు తెలిపారు పాచిపెంట ఎస్సై ఎంవి రమణ జరిపించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మన్యం డిఎఫ్ఓ ప్రసూన

విశాలాంధ్ర-సాలూరు రూరల్: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మన్యం డిఫ్ఓ ప్రసూన అన్నారు.జూన్ 5 వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాటించాల్సిన నిబంధనలపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. శనివారం పట్టణం లో ఉన్న మదర్సా వద్ద విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ సిఓపి దేశాల సదస్సులో మాట్లాడుతూ వాతావరణం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలను వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు.ప్రజల జీవన విధానం లో మార్పులు చేసు కొని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామన్నారు.ప్రతీ విద్యార్థి విధిగా మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో ఆమెతోపాటు ఫారెస్ట్ రేంజర్ కారు రామారావు, ఎఫ్‌యస్ఓ లు గంగరాజు, నారాయణరావు, మహేంద్ర రెడ్డిలు ఫారెస్ట్ బీట్ అధికారులు శ్రీకాంత్,శ్రీనాథ్,బి.వి.రమణ,కె.గణపతి, పి.సతీష్ లు పాల్గొన్నారు.

పట్టణంలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో పరిశరాల పరిశుభ్రత, కాలుష్య నియంత్రణే ధ్యేయంగా (రెడ్యూస్-రీసైకిల్-రీ యూజ్ నినాదంతో) ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ కేంద్రమును నగర పంచాయితీ కార్యాలయం ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం 6లో చైర్ పర్సన్ యందవ రాధాకుమారి శనివారం ప్రారంబించారు. కార్యక్రమంలో కమీషనర్ ఎస్. సర్వేశ్వరరావు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ నిర్వహణలో పట్టణంలో చెత్తను సులువుగా సేకరించే విధంగా 9 సచివాలయముల పరిధిలో రీసైక్లింగ్ ప్రక్రియకు ఉపయోగపడే పాత పుస్తకాలు, దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు, బూట్లు తదితర వస్తువులను పెద్ద ఎత్తున అనగా మే 20 నుండి 30వ తేదీ వరకు అందించే విధంగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సేకరించిన వస్తువులు రీసైక్లింగ్ చేయిస్తామన్నారు. మేరా లైఫ్ - మేరా స్వచ్ఛ్ సెహర్ (నా జీవవ విధానం - నా పట్టణ పరిశుభ్రతకు) నినాదంతో ప్రజలంతా పాత వస్తువులను కేంద్రంలో అందించవచ్చన్నారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, నగర పంచాయితీ సిబ్బంది, స్వయం సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు వ్యవస్థ దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-జామి : మండలంలోని కుమరాం గ్రామంలో శనివారం గ్రామ వాలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రధానోత్సవం సచివాలయస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థవైపు దేశం మొత్తం చూడటం మనందరికీ గర్వ కారణమని అన్నారు. వివక్ష, లంచం, అవినీతిలకు తావులేకుండా, కులమత రాజకీయాలు పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం మన ముఖ్యమంత్రి కలగన్నారని, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సాకారమైందన్నారు. గ్రామాల్లో ప్రతి 50 ఇళ్లకు వాలంటీర్ ను నియమించి వివక్షకు తావులేకుండా పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని, ప్రభుత్వ పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాలన్న భ్రమను తొలగించి, లంచాలిస్తే తప్ప పనులు జరగవనే అపవాదుకు పాతర వేసి పారదర్శకమైన పాలన అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. అనంతరం, ఉత్తమ సేవలందించి సేవామిత్ర అవార్డు పొందిన గ్రామ వాలంటీర్లకు శాలువాతో సత్కరించి, సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సబ్బవరపు అరుణ, జెడ్పీటిసి గొర్లె సరయు, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరక్టర్ డా.సత్యారావు, డి.సి.సి.బి డైరక్టర్ పాండ్రంకి సంజీవి, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎం.పి.టి.సి పద్మావతి, మండలంలోని పలువురు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, ఎమ్పిడిఓ, తహశీల్దార్, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాటి మగ్గూరుతో పాత జ్ఞాపకాలను నెమరువేసుకొంటున్న నిర్వాసితులు

విశాలాంధ్ర-వంగర: మడ్డువలస ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయిన మగ్గూరు గ్రామస్థులన్నది తెలిసిందే. మడ్డువలస జలాశయంలో ముంపునకు గురైన మొట్టమొదటి గ్రామం మగ్గూరు గ్రామం. ప్రస్తుతం మడ్డువలస ప్రాజెక్టు లో మొత్తం నీటినంతటినీ బయటకు విడచిపెట్టినా ఇంకనూ పెడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మడ్డువలస ప్రధాన రెగ్యులేటర్ లోని మూడు గేట్లు నుండి నీటిని విడచి పెడుతున్నారు. నీటిని మొత్తం మడ్డువల స జలాశయ పథకం నుండి విడచి పెట్టటంతో జలాశయం లోపల భాగమంతా ఎండి పోయిన విషయం విదితమే. దీంతో నాడు మడ్డువల స డ్యాం లో గ్రామాలు కనిపిస్తున్నాయి.ఇందులో భాగంగా నాడు జలాశయపథకంలో ముంపునకు గురైన మగ్గూరు గ్రామం అంతా ప్రస్తుతం బయటపడింది. పాత గ్రామం తేలిపోవటంతో, గ్రామం స్వరూపం అంతా కనిపిస్తోంది. మొత్తం గామమంతా బయటపడటం వల్ల ఈ ప్రాజెక్టులో ముంపు, మొదటి గ్రామ నిర్వాసితులు ప్రోజెక్టు కు సమీపాన కొత్తగా రెండు గ్రామాలుగా ఏర్పాటు చేసుకొన్నారు. మెట్ట మగ్గూరు, ఓనే మగ్గూరుగా ఏర్పాటు చేసుకొన్నారు. ముందుగా ఈ రెండు మగ్గూరు గ్రామాల్లో ప్రజలు 2020లో సర్వం విడిచిపెట్టి పాత మగ్గూరు గ్రామం ను విడిచిపెట్టి వెళ్ళిపోయారు. నాటి నుండి కొత్తగా ఏర్పాటు చేసుకొన్న గ్రామాల్లోనే జీవిస్తున్నారు. ఇటీవల మడ్డువలస డ్యాంలోనుండి దాదాపుగా 99శాతం నీటిని విడచి పెట్టటంతో, ప్రస్తుతం జలాశయం లో తేలిన పాత మగ్గూరు గ్రామాన్ని చూడటానికి రెండు మగ్గూరు గ్రామాల జనాలు అచ్చటకు వెల్లి నాటి పాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. గ్రామంలో ఇప్పటికీ మిగిలిన గుడులు, గోపురాలు, మంచి నీటి నూతులను చూసి పాతజ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు.

ఘనంగా పిల్లా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లా విజయకుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో మాజీ కౌన్సిలర్ గాదు అప్పారావు, తూర్పు కాపు యువసేన నాయకులు రౌతు శ్రీనివాసరావు (చంటి) ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 21, 22 డివిజన్ల వైఎస్సార్ పార్టీ నాయకులు కోరుబిల్లి శంకర్రావు,సంతోష్, బమ్మిడీ బాల,హంసా శ్రీను, మూర్తి, రౌతు రమేష్, యాగంటి వెంక

అభివృద్ధి చేసింది మా ప్రభుత్వమే

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయ నగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గంలో పర్యటన ప్రజలను మభ్యపెట్టే విధంగా మోసపూరిత అబద్ధపు మాటలతో సాగిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తన హయాంలో ఎస్.కోట నియోజక వర్గానికి మేలు చేశామని చెప్పుకునే పరిస్థితి చంద్రబాబు నాయుడుకు లేకపోయిందన్నారు. గిరిజన యూనివర్సిటీ స్థల సేకరణ, రైతులకు చెల్లింపు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఎస్ కోట ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని అన్నారు. ధర్మవరపు దినేష్, రామేశ్వరపు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై ఎమ్మెల్యే శంబంగి నిరసన

విశాలాంధ్ర -తెర్లాం/బాడంగి: బడుగు బలహీన వర్గాలను కించపరిచేలా పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే సెంటుభూమి సమాధులు కట్టుకోవడానికేనని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. చంద్రబాబు అహంకారం పూరిత రాజకీయాలు చేస్తే రాబోయే ఎలక్షన్లలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, పలువురు సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-భోగాపురం: ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు సోమ వారం నుంచి పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చేరాలనుకునే వారు మే 22 నుంచి జూన్ 7 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలుపుతూ ఎ.పి.ఎం.ఎస్ వెబ్ సైట్ లో ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రవేశములు పదిలో మార్కులు మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన : కోలగట్ల

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : రాష్ట్రంలో అవినీతి, లంచగొండితనం లేని పాలన సాగుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా శని వారం 30వ డివిజన్లోని కొత్త ధర్మపురిలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాలనాపగ్గాలు చేపట్టి మూడేళ్లు పూర్తయిన తర్వాత ప్రభుత్వ విధానాలను ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్చార్జిలు బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు, కార్పొరేటర్ పతివాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ లో జిల్లాలో ప్రధమ స్థానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దాసన్నపేట లో ఉన్న నాయుడు స్టడీ సర్కిల్ లో కోచింగ్ తీసుకున్న కె కీర్తివర్ధన్ ఈశ్వర్‌కు ఏపీ పాలీ సెట్ 2023 పరీక్ష ఫలితాలలో జిల్లాలో ప్రథమ ర్యాంక్, , రాష్ట్రస్థాయిలో 25 వ ర్యాంకు ర్యాంక్ సాధించినట్లు నాయుడు స్టడీ సర్కిల్ డైరెక్టర్ బెవర అప్పలనాయుడు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈశ్వర్ కు జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారని అన్నారు ఇప్పటికే కోచింగ్ సెంటర్ ద్వారా అనేక విజయాలు సాధించామని రానున్న కాలంలో మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు.

బాసింగి నిర్వాసితులకు న్యాయం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర -జియ్యమ్మవలస : మండలంలోని బాసింగి నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాసింగి తోట జీవన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయనతో పాటు సీపీపీ నాయకులు కలిసి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి జిల్లా, మండల అధికారులు కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు,పువ్వల ప్రసాదు, మండింగి సింగన్న, పత్తిక మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్ప్రేయింగును పరిశీలించిన డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మండలం పెదబొండపల్లి పి.హెచ్.సి పరిధిలోని నడిమిగడబవలస గ్రామంలో జరుగుతున్న స్ప్రేయింగ్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాధరావు శనివారం తనిఖీ చేశారు. దోమల నివారణకు స్ప్రేయింగ్ ఉపయోగ పడుతుందని, ప్రతీగృహంలో లోపల ,బయట స్ప్రేయింగ్ జరగాలని అన్నారు. ప్రజలందరూ సహకరించాలనికోరారు. స్ప్రేయింగ్ విస్తృతంగా జరగటం వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జిల్లాలో హై రిస్క్ గ్రామాలను గుర్తించి స్ప్రేయింగ్ జరుగుతుందని వివరించారు. వైద్య సిబ్బంది ఇతర శాఖల సమన్వయంతో పక్కాగా స్ప్రేయింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా మలేరియా అధికారి డా.ఎ.శ్యాంకుమార్, పెదబొండపల్లి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: బొత్స శాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బొత్స తిరుమల కుటుంబ సభ్యులు సమకూర్చిన నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులను విజయనగరం పట్టణం కంటోన్మెంట్‌లో గల రెయిన్ బో శిశు సంరక్షణ కేంద్రంలో గల బాలలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలల కోసం సేవా దృక్పదంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం మంచిదని తెలిపారు. శిశు సంరక్షణ కేంద్రాలలో నిర్వాహకులు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు సుధారాణి పట్నాయక్, మిషన్ వాత్సల్య జిల్లా అధికారి అల్లు సత్యనారాయణ, సిబ్బంది యాళ్ల నాగరాజు, కేంద్రం నిర్వాహక సిబ్బంది హేమంత్ పాల్గొన్నారు.

లెప్రసీ రోగులకు దుప్పట్లు అందజేత

విశాలాంధ్ర - బెలగాం: సేవా సంస్థలకు లేదా అందుబాటులో ఉన్న బీదలకు ధనం కాకపోయినా వస్తు, వస్త్ర రూపంలో చేసే దానం కొంతలో కొంత ఆదుకుంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ (డిఐఒ) డా. టి.జగన్మోహన్ రావు స్పష్టం చేశారు. శనివారం ఆయన 23 మంది ఒంటరి నిరుపేదలకు, పార్వతీపురం గ్రామ శివారున లెప్రసీ కాలనీ గల రోగులకు తన తండ్రి తెర్లి గౌరి నాయు డు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 17వ వర్ధంతి సందర్భంగా తన సోదరి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డా. టి.హేమాక్షితో కలసి రెడ్‌క్రాస్ లైఫ్ మెంబెర్ బోటు రామకృష్ణ ఆధ్వర్యంలో దుప్ప ట్లు, బిస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తన తండ్రి వృత్తిరీత్యా కుష్టు రోగులకు 25 సంవత్సరాలు సేవలందించారని వృత్తిలో ఉండగానే స్వర్గస్తులయ్యారని అన్నారు. లెప్రసీ కాలనీ రోగులు డా. జగన్మోహన్ రావు తండ్రి గౌరినాయుడు ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బివి దుర్గాప్రసాద్, సాలాపు అనంతరావు పాల్గొన్నారు.

పొడుపు కథల పోటీలు

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖ గ్రంథాలయంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా అతిథిగా వచ్చిన ఆర్.శేఖర్ నిరుద్యోగి ఆధ్వర్యంలో పొడుపు కథలు పోటీలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ వై.శ్రీదేవి పిల్లలకు ఆర్యభట్ట కథలు, అక్బర్ - బీర్బల్ కథలు, నీతి కథలు చదివించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జన్నివలస జగనన్న కాలనీలో హౌసింగ్ డే

విశాలాంధ్ర - తెర్లాం: కూనాయవలస ఆవాస గ్రామం జన్నివలస జగనన్న కాలనీలో శనివారం నిర్వహించిన హౌసింగ్ డే కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న హౌసింగ్ కాలనీలో పర్యటించి గృహాలను నిర్మించుకొంటున్న లబ్ధిదారులతో మమేకమవుతూ నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. విద్యుత్, నీటిని అందుబాటులోనికి త్వరగా కల్పించాలని సూచించారు. ఇంటి బిల్లుల కొరకు జియోట్యాగ్, ఆన్లైన్ సకాలంలో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొబ్బిలి బొమ్మి శ్రీనువాసురావు, సర్పంచ్ విజయబాబు, హౌసింగ్ డీఈ అప్పయ్య సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి (వానపల్లి లక్ష్మణరావు) అధ్యక్షతన మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రధానంగా జగనన్నకు చెబుదాం యొక్క గ్రీవెన్సులు కచ్చితంగా పరిష్కరించాలని, చెత్త నుండి సంపద కేంద్రములు పక్కాగా ఆచరణలోనికి తీసుకురావాలని అన్నారు. సచివాలయం పర్యవేక్షణకు క్షేత్రస్థాయి పర్యటనలు నిత్యం చేయాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోడానికి తగు చర్యలను తీసుకోవాలని కోరారు.

13 మంది వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారం

విశాలాంధ్ర - దత్తిరాజేరు: వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా రాజుల రామచంద్రపురం గ్రామ సచివాలయం పరిధిలో గల షికారుగంజి గ్రామ పంచాయతీకి చెందిన 13 మంది వాలంటీర్లకు ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు చేతుల మీదుగా శనివారం సేవా మిత్రలకు 10 వేలు నగదుతో పాటు శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, స్థానిక సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రం వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి దరఖాస్తు ఫారాలను విక్రయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మే 26 నుండి జూన్ 14వ తేదీ వరకు మొదటి దశ అడ్మిషన్లు జరుగుతాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు తెలియజేశారు.

డిప్లమో కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా స్థాయి విద్యా, శిక్షణ సంస్థలు, ప్రభుత్వేతర ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ సంస్థలలో నిర్వహించబడు రెండు సంవత్సరాల ప్రాథమిక విద్యలో డిప్లొమా కోర్సు నందు ప్రవేశం కొరకు సంబంధించిన నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బుల్లెటిన్, పరీక్షా తేదీలు మొదలగు అన్ని అంశాలతో కూడిన పూర్తి వివరాలు తేదీ 09.05.2023 నుండి https://cse.ap.gov.in & https://apdeecet.apcfss.in వెబ్ సైట్ నందు పొందుపరచడమైనదని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్రంలో అమలవుతున్న వలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్లాఘించారు. శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉత్తమ పౌర సేవలు అందించడంలో ప్రతిభ కనబరిచిన వలంటీర్లకు సేవ వజ్రా, సేవా రత్న పురస్కారాలను ప్రధానం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో 61 సచివాలయాలలో ముగ్గురు సేవ వజ్ర, 20 మందికి సేవ రత్న, 957 మందికి సేవ మిత్ర అవార్డులకు ఎంపికయ్యారు. 2022-23 సంవత్సరంలో సచివా లయాలలో 79,797 పౌర సేవలు అందించగా 2023 జనవరి నుండి ఇప్పటివరకు 65,014 పౌరసేవలు వలంటీర్ల ద్వారా అందాయి. ఉత్తమ సేవలు అందించి ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా పురస్కారాలను ప్రధానం చేస్తుంది. ఇందులో భాగంగా అవార్డులకు ఎంపికైన వలంటీర్లకు ఈరోజు పురస్కారాలను ప్రధానం చేసి, దుశ్శాలువాతో సత్కరించారు. ప్రతిభా మెడల్‌ను, బ్యాడ్జిని అందజేశారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఉత్తమ పౌర సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. లంచగొండి, అవినీతి లేకుండా పూర్తి పారదర్శక పాలన నేడు రాష్ట్రంలో కొనసాగడం విశేషం అన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వలంటీర్ల సేవలు పట్ల ప్రజలలో రోజురోజుకీ ఆదరణ పెరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో దాసరి కులస్థులకు మెరుగైన ఆర్థిక లబ్ది

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలోని ప్రభుత్వం ద్వారా దాసరికులస్థులకు మెరుగైన ఆర్థిక లబ్ది అందుతోందని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎస్.కోట ఉప సర్పంచ్, దాసరి కుల పెద్ద మోపాడ కుమార్ గుర్తు చేశారు. దాసరి కులానికి చెందిన ఎస్.కోట మేజరు పంచాయతీ ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ తదితర దాసరి కులస్తులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోపాడ కుమార్, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన నవరత్న పథకాలు ద్వారా దాసరి కులస్థుల్లో అర్హులైన వారందరికీ అమ్మఒడి, ఆసరా, చేయూతతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో నయాపైసా అవినీతి లేకుండా నగదు జమ చేస్తోందని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన నాయి బ్రాహ్మణులకు తోకలు కత్తిరిస్తామనే మాటను ఇంకా ఎవరూ మరిచిపోలేదని గుర్తు చేశారు. శిరికి గ్రీన్ సిటీలో శుక్రవారం దాసరి కులస్తులతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ముఖాముఖి కార్యక్రమంలో ఇష్టానుసారంగా సీఎం జగనన్నపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దాసరికులస్థులకు టీడీపీ ఫలానా మంచి చేశామని చెప్పుకోడానికి ఏమీ లేక..అధికారంలోకి తెలుగుదేశం పార్టీ వస్తే అన్నీ చేసేస్తాం నన్ను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టండని చంద్రబాబు నాయుడు కోరడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్సీపీకి చెందిన దాసరి కుల నాయకులు దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్ (దాసరి), ఎంపీటీసీ వై.రాంబాబు (దాసరి), వార్డు సభ్యులు వై.అప్పారావు(దాసరి), కె.ఈశ్వరి(దాసరి), వి.సావిత్రి(దాసరి), పీఏసీఎస్ డైరెక్టర్ మోపాడ శ్రీను(దాసరి), పార్టీ నాయకులు మోపాడ కోటి, పి.సన్నిబాబు, ఎస్.గణేష్, వి.రాజు, వి.కృష్ణ, సీహెచ్ రాంబాబు, వై.అప్పలసత్యం, పి.అప్పల నాయుడు, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పి.రామకృష్ణ పాల్గొన్నారు.

తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్: తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని టీడీపీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ, జ్యోతిరావు పూలే, గురజాడ, అంబేద్కర్, ద్వారం వెంకటస్వామి నాయుడు వంటి మహనీయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోకగజపతిరాజు మాట్లాడుతూ తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలకు స్వర్గీయ ఎన్టీఆర్ ఆత్మ వంటి వారిని కొనియాడారు. అనంతరం అశోక్ బంగ్లాలో శనివారం సాయంత్రం మినీ మహానాడు నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఐవీపీ రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, ప్రసాదుల వరప్రసాద్, గంట పోలినాయుడు, కర్రోతి నరసింగరావు, బొద్దల నరసింహారావు, జొన్నవలస ఎంపీటీసీ వర్మ రాజు, కంది మురళి నాయుడు, ఆల్తి బంగాల నాయుడు, తెలుగుదేశం యువజన నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిలతో కలసి పని చేయండి

విశాలాంధ్ర - వేపాడ : టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిలను పార్టీ అధిష్టానం నియమించిందని నియోజకవర్గ ఇన్చార్జిలతో మండల పార్టీ అధ్యక్షులు మిగతా కమిటీ సభ్యులు కలిసి పనిచేయాలని లేదంటే బి కేర్ఫుల్ అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శృంగవరపుకోట నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షుల సమావేశంలో చంద్రబాబు హెచ్చరించారు. శిరికి రిసార్ట్‌లో నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మండల పార్టీ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్ కోట ఇంచార్జి కోళ్ళ కుటుంబానికి ఒక చరిత్ర ఉందని అలాంటి వ్యక్తులను కాదని వేరే ఎవరికీ పగ్గాలు ఇస్తామని అనుకుంటున్నారని నియోజకవర్గంలో గెలిచే వ్యక్తులను వదులుకోబోమని ఓటమి చెందే వ్యక్తులను తీసుకోబోమని తెగేసి చెప్పారు. ఇకపై నియోజకవర్గ ఇన్చార్జితో కలిసి పార్టీకి పనిచేయాలని లేనిచో అలాంటి వ్యక్తులు పార్టీకి అవసరం లేదని బి కేర్ఫుల్.. అంటూ వేపాడ, జామి, కొత్తవలస, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, లగుడు రవికుమార్ గోరపల్లి రాములను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు సుతి మెత్తగా హెచ్చరించి నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ళ లలిత కుమారి, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ టిడిపి నాయకులు కొల్లి రమణమూర్తి, జి ఎస్ నాయుడు, కొట్యాడ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసన

విశాలాంధ్ర - బొబ్బిలి : బడుగు బలహీన వర్గాలను కించపరిచేలా పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే సెంటుభూమి సమాధులు కట్టుకోవడానికేనని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, పలువురు సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థికి జగనన్న ఆణిముత్యం అవార్డు

విశాలాంధ్ర - బొబ్బిలి : మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల కారాడ (కోమటిపల్లి వద్ద)లో 2022-23 విద్యాసంవత్సరంలో చదివిన సోమశేఖర్ 10 వతరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని ప్రభుత్వం ప్రకటించిన జగనన్న ఆణిముత్యాలు పథకంలో మొదటి మూడు స్థానాలుకు గాను బొబ్బిలి నియోజకవర్గ స్థాయి లో రెండవ స్థానాన్ని దక్కించుకుని నగదు బహుమతిని సాధించారని ఎం జె పి స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. 30 వేల రూపాయలు నగదు బహుమతికి ఎంపికకావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వేసవి శిక్షణా తరగతులకు స్పందన



విశాలాంధ్ర - తెర్లాం/బాడంగి: బాడంగి గ్రంథాలయంలో 13వ రోజు బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు పిల్లలకు కలర్ పేపర్స్‌తో గణితం ఆకృతులను తయారు చేసి వాటితో పిల్లలమ అర్థమయ్యే రీతిలో బోధించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.సంధ్య, బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వై. శ్రీనివాసరావు, పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై.రవిబాబు, బాడంగి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రహీమ్, బాడంగి గ్రంథాలయాధికారి ఆర్.దుర్గాప్రసాద్, గ్రామస్తులు, పాఠకులు, ఉపాధ్యాయుల సేవలను అభినందించారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన అక్కివరపు, పాలూరి బాబులు

విశాలాంధ్ర - పార్వతీపురం: రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను హైదరాబాద్ లో పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహనరావు, బాబు పాలూరులు శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్వతీపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం గూర్చి వారు చెప్పారు. రానున్న రోజుల్లో పార్వతిపురం నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి కంచుకోటగా తయారుచేస్తామని హామీనిఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లానాయకులు పోతల గౌరీశంకర్ పాల్గొన్నారు.

డీఐఈ ఈడీ సెమిష్టర్-2 పరీక్ష

విశాలాంధ్ర - బెలగాం: డిఈఐ ఈడి, 2-సెమిస్టర్ పరీక్షలు (2021-23 బ్యాచ్ మునుపటి కోసం సెమిస్టర్ ఫార్మాట్ బ్యాచ్లు మాత్రమే) జూన్-2023 నెలలో నిర్వహించబడతాయని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్ తెలిపారు. పరీక్ష రుసుం చెల్లించడానికి గడువు తేదీలు పరీక్ష ఫీజు చెల్లింపునకు ఆలస్యం లేకుండా అభ్యర్థులు సంబంధిత ప్రిన్సిపాల్ కి పరీక్ష ఫీజును చెల్లించడానికి చివరి తేది ఈనెల 26వ తేదీ అని, యాభై రూపాయల ఆలస్య రుసుంతో ఈనెల 30వ తేదీన చెల్లించాలన్నారు. సబ్జెక్టు వారిగా ఫీజు చెల్లించవలసిన వివరాలిలా నాలుగు నుండి ఆరు సబ్జెక్టులు వరకు నూట యాభై రూపాయలు, మూడు సబ్జెక్టులకు నూట నలభై రూపాయలు, రెండు సబ్జెక్టులకు నూట ఇరవై రూపాయలు, ఒక సబ్జెక్టుకు వంద రూపాయలు దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయడానికి వెబ్ లింక్ ఈనెల 17వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

జోగమ్మపేటలో ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని జోగమ్మపేటలోని కోనేరు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వేతనదారులకు నిర్దేశించిన కూలీడబ్బులు వచ్చే విధంగా రెండు పూటలా పనులు చేయాలని కోరారు. కొలతలు ప్రకారం పనులు చేయాలని కోరారు. ఎండ తీవ్రతను గుర్తించి తగు జాగ్రతలు పాటిస్తూ పనులు చేయాలని కోరారు. వారితోపాటు ఉపాధి హామీ పథకం మండల స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలో చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలతోపాటు, ఈనెలలోఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలోమూడు చోట్ల నిర్వహించనున్న వాలంటీర్ల సత్కారం గూర్చి చర్చించారు. మండలంలోని కాశాపేట గ్రామంలో గల జగనన్న కాలనీకి వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు. త్వరిత గతిన నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని లేదంటే రద్దు చేస్తామని హెచ్చరించారు.

జగనన్న కాలనీలో హౌసింగ్ డే

విశాలాంధ్ర - డెంకాడ: హౌసింగ్ డే సందర్భంగా శనివారం ఎంపీడీవో డిడి స్వరూప రాణి చింతలవలస వద్దనున్న జగనన్న కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఇంటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు, గ్రామ సర్పంచ్ సెక్రటరీ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

రెండు ట్రాక్టర్లు పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ: మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ యంత్రసేవ పథకంలో భాగంగా శనివారం మండలంలోని వావిలపాడు, నల్లబిల్లి గ్రామాలకు చెందిన గండి శ్రీరామ్మూర్తి, పెనుగంటి వెంకటరావు అనే ఇద్దరు రైతులకు రెండు ట్రాక్టర్లను స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సీబీ యస్వంతరావు మాట్లాడుతూ మండలంలో 18 రైతుభరోసా కేంద్రాల పరిధిలోని కస్టమ్ హైరింగ్ సెంటర్‌లకు సంబంధించి వేపాడ, జాకేరు, పాటూరు, బల్లంకి, బొద్దాం సచివాలయాల్లో వైఎస్సార్ యంత్ర పథకం కోసం రైతులు దరఖాస్తులు చేసుకొని కూడా వెనకడుగు వేయడంతో వారికి బదులుగా వేపాడ, బల్లంకి గ్రామాలకు చెందిన మరో రెండు గ్రూపులతో పాటు వావిలపాడు, నల్లబిల్లి, బల్లంకి గ్రామాల్లోని ఆసక్తి గల ఇతర రైతు గ్రూపులకు వైస్సార్ యంత్ర పథకాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వై.ఎర్నిబాబు, వావిలపాడు వివిఏ గోపాలకృష్ణ, వైసీపీ నాయకుడు బోను సింహాద్రినాయుడు, రైతులు గుంటపల్లి గోవింద తదితరులు పాల్గొన్నారు.

బాలికల స్వావలంబనే సఖి గ్రూపు ఉద్ధేశ్యం

విశాలాంధ్ర - తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో సఖి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర బాలికల భవిష్యత్తు కోసం వారిని విద్యావంతులు గాను, ఆరోగ్యవంతులు గాను, తీర్చిదిద్దడానికి స్వశక్తితో ఎదగడానికి, స్వావలంబన సాధించడానికి అవసరమైన అవకాశాలను అందించడమే సఖి గ్రూపు ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. 9 నుండి 19 ఏళ్ళ మధ్య నున్న బాలికలను గుర్తించి, ప్రతి గ్రామంలో కనీసం ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని, ఈ గ్రూప్‌ను ముందుండి నడిపించడానికి మహిళా పోలీస్, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్త, ఎన్.వై.కే ప్రతినిధులు ముఖ్యంగా ఉపాధ్యాయురాలు నిర్వాహకులుగా వ్యవహరిస్తారని అన్నారు. సఖి గ్రూపు ప్రాధాన్యత, ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని టీనేజ్ బాల బాలికల భవిష్యతు కోసం చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

నమూనా క్షేత్రాల ప్రణాళిక తయారీ

విశాలాంధ్ర - పాచిపెంట: ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో ప్రతి పంటపై ఒక నమూనా క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. పనుకువలస గిరిజన గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఖర్చు తగ్గి దిగుబడి పెంచే విధంగా నమూనా పంటల క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. పత్తి పంట చుట్టూ రెండు వరుసలలో జొన్న వేసుకుని గట్ల మీద ఆముదం మొక్కలు నాటుకోవడం ద్వారా పొగాకు లద్దె పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చని రసం పీల్చు పురుగుల ఉనికిని తెలుసుకునేందుకు అక్కడక్కడ నేలచిక్కుడు నాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు ప్రకృతి సేద్య అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : ఈనెల 24వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల సమావేశాన్ని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్, విజయనగరం ఆర్‌ఐఓ మజ్జి ఆదినారాయణ అధ్యక్షతన శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. పరీక్షల్లో నిర్వహించాల్సిన విధులను విధులను కమిటీ సభ్యులు మజ్జి సత్యనారాయణ, ఎల్.వి.ఎన్ జగన్నాధరావు, హైపవర్ కమిటీ సభ్యులు వై. నాగేశ్వరరావు, పరీక్షల అబ్జర్వర్, పార్వతీపురం మన్యం జిల్లా డిఐఈఓ డి. మంజుల వీణ వివరించారు. ఆర్‌ఐఓ మజ్జి ఆదినారాయణ మాట్లాడుతూ మండు వేసవిలో పరీక్షల నిర్వహణ జరుగుతున్న పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

చంద్రబాబు మాటలు వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - కురుపాం : వైసిపి ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇంటి స్థలాలకు సెంటు భూమి శవం పూడ్చడానికి కూడా సరిపోదు అన్న చంద్రబాబు నాయుడు మాటలను వెనక్కి తీసుకోవాలని వైసీపీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం లో గల రావాడ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి చంద్రబాబునాయుడుకి వ్యతిరేక నినాదాలు చేసి చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, నాలుగు మండలాల ఎంపీపీలు శెట్టి పద్మావతి, కె.దీనమయ్య, శెట్టి శ్యామల, ఉరిటి రామారావు , జడ్పిటిసిలు జి. సుజాత, ఎం.శశికళ, వైసిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వైసిపి వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, అయ్యరకల కార్పొరేషన్ డైరెక్టర్ జి. విజయ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి కుళాయి కోసం గ్రామస్థుల ధర్నా

విశాలాంధ్ర -జామి: మండలంలోని జెడి వలస గ్రామంలో ఓప్రాంతానికి తాగునీటి కుళాయి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు తెలుగు యువత మండల అధ్యక్షుడు రాయవరపు శంకరరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే గ్రామంలోని యాత పేటకు తాగునీటి సదుపాయం అందిస్తున్న కుళాయిని స్థానికులు కొందరు డమ్మీ బిగించారు. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆయా ప్రాంతాల వాసులు ఎంపిడివోకు, ఇవోపిఆర్‌డికి. గ్రామ కార్యదర్శికి వినతి పత్రాలు అందించినా ఫలితం లేకపోవడంతో శనివారం ఉదయం గ్రామంలోని ప్రధాన రహదారిపై మహిళలతోపాటు బైఠాయించారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి శివకుమారి అక్కడికి వెళ్ళి మీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

వెంకన్న ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర -జామి: మండలంలోని భీమసింగి కర్మాగారం వద్ద ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య రూ.లక్ష విరాళాన్ని అందించారు. శనివారం ఆలయ నూతన కమిటీ సమావేశం కర్మాగారంలో ఎండి చాంబర్‌లో జరిగింది. ఎమ్మెల్యేతో వచ్చే నెలలో జరగబోయే స్వామి వారి ఉత్సవ ఏర్పాట్లుపై కమిటీ సభ్యులు చర్చించారు. ఈఏడాది ఉత్సవాలను ఘనంగా చేయాలని కమిటీ తీర్మానించింది. తనవంతుగా లక్షరూపాయల చెక్కును కమిటీకి అందజేసారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కర్మాగార ఎండి విక్టర్ రాజు, సభ్యులు పిం. సంజీవి, ఫణిరాజు, పిన్నింటి ఆదిలక్ష్మి, తోట మధు,అల్లు పద్మతోపాటు జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిపి సబ్బవరపు అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్మశానవాటిక స్థల వివాదం

విశాలాంధ్ర - కురుపాం: స్థానిక ఎస్టీ స్మశానవాటిక స్థల వివాదం ఎట్టకేలకు శనివారం పోలీసులు జోక్యం తో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు కు స్థలం కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ సూచనలు తో రెవెన్యూ యంత్రాంగం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆనుకుని ఉన్న ఎస్టీ స్మశానవాటిక పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కేటాయించేందుకు సర్వే చేపట్టారు. దశాబ్దాలుగా గదబ ,ఇతర ఎస్టీ కులాలు దానిని శ్మశానవాటికగా వినియోగిస్తున్నామని దాని పై శాస్వితంగా హక్కులు కల్పించాలని తహసీల్దార్ ఆర్.రమేష్ కుమార్ ను కోరారు. ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమన్వయం చేసి సమస్య పరిష్కారం చేశారు. గిరిజన తెగల అభ్యర్ధన మేరకు అదనంగా కొంత స్థలాన్ని మంజూరు చేశారు.

బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : ప్రభుత్వం వారు 2023-24 సం.నకు గాను ట్రాన్స్‌ఫర్లపై నిషేధం ఎత్తివేస్తూ జీఓ ఎంఎస్ నెం.71 ఫైనాన్స్ (హెచ్ఆర్.1 ప్లానింగ్ పోలసీ), ఈనెల 17వ తేదిన జారీచేసియున్నారని, సదరు జీఓలో ట్రాన్స్ ఫర్లు ఈనెల 22వ తేదీ నుండి ఈనెల 31వ తేదీలోగా పూర్తిచేయవలసినదిగా ఆదేశించియున్నారని పార్వతీపురం గిరిజన సంక్షేమ కార్యాలయ ఉప సంచాలకులు తెలిపారు. కావున ట్రాన్స్ ఫర్లు కోరే వ్యక్తులు రిక్వెస్టు గ్రౌండ్స్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నిబంధన కేవలం వసతి గృహ సంరక్షకులు / నాన్ టీచింగ్ /మినిస్టీరియల్ / నాల్గవ తరగతి సిబ్బందికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. వీరు ఆయా కేడర్లో / స్టేషన్లో 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన వారు తప్పనిసరిగా ట్రాన్స్ ఫర్ చేయబడుదురని, తే 30.4.2023 నాటికి రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసినవారు రిక్వెస్టు ఫర్ ట్రాన్స్ ఫర్ కొరకు దరఖాస్తు చేయుటకు అర్హులని తెలిపారు.